ఉద్యోగానికి దరఖాస్తు చేసుకుంటే
నగ్న ఫొటోలు పంపమన్నారు..

పోలీసులకు ఫిర్యాదు చేసిన యువతి

వెంగళరావునగర్, మే 24 : ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకుంటే...నగ్న ఫొటోలు పంపాలని మెయిల్ రావడంతో ఆశ్చర్యానికి గురైంది యువతి. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఎల్లారెడ్డిగూడలోని హాస్టల్ ఉంటున్న యువతికి గత నెల 21న తన క్లాస్ మెట్ ఫోన్ చేసి విజయ్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ కంపెనీలో డిజైన్ ఇంజినీర్ జాబ్ పోస్టు ఖాళీగా ఉందని చెప్పి ఈ మెయిల్ అడ్రస్ పంపించాడు. దీంతో యువతి తన రెస్యూమ్‌ను పంపింది. రెండు రోజుల అనంతరం ఆమెకు మెయిల్ రిప్లైవచ్చింది. ఉద్యోగానికి సంబంధించిన వివరాలు, టెలిఫోన్ ఇంటర్వ్యూ ఉంటుందని చెప్పారు. అనంతరం సర్టిఫికెట్స్ పంపాలన్నారు. మే 1వ తేదీన తనకు ఉద్యోగం వచ్చినట్లు ఆఫర్ లెటర్ పై సంతకం చేసి తిరిగి పంపమన్నారు. ఆ తర్వాత మరో మెయిల్ వచ్చింది. అందులో వేర్వేరు నగ్న ఫొటోలు పంపాలని కోరారు. అనుమానం వచ్చి వారికి రిప్లై ఇవ్వడం ఆపేసింది. 3వ తేదీన నౌకరీ డాట్ కామ్ తదితర వెబ్ సైట్లలో జాబ్ లిస్టింగ్స్ లో తన పేరు ఉండటాన్ని గమనించింది. ఉప్పల్ లోని పవర్ ఎలక్ట్రికల్ కంపెనీ లో ఇంటర్వ్యూ అంటూ ఆమెకు ఫోన్ రావడంతో వెళ్లి చూడగా.. అక్కడ ఆ పేరుతో కంపెనీ లేదని గుర్తించింది. ఇదంతా తన క్లాస్‌మెట్ చేసిన పన్నాగంగా గుర్తించి తనను వేధింపులకు గురి చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని మధురానగర్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నైజీరియన్‌లతో వ్యభిచారం

మెహిదీపట్నం మే 24: నైజీరియన్ యువతులతో వ్యభిచారం చేయిస్తున్న కేంద్రంపై టోలిచౌకి పోలీసులు దాడి చేసి అమ్మాయిలను అదుపులోకి తీసుకొని, ఇద్దరు విటులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ ఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ రమేశ్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. టోలిచౌకి పారామౌంట్ కాలనీలో అపార్ట్‌మెంట్‌లోని ప్లాట్‌లో నైజీరియన్ మహిళలతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే అపార్ట్‌మెంట్ పై దాడి చేసి ఇద్దరూ నైజీరియన్ మహిళలతోపాటు, ఇద్దరు విటులను పట్టుకున్నారు. టోలిచౌకి అల్ హస్నాత్ కాలనీ కి చెందిన ముహమ్మద్ సకిబ్, గోల్కొండ చోట బజారుకు చెందిన ఉస్మా ముస్తక్ ఖాన్ ల ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఇన్‌స్పెక్టర్ రమేశ్ నాయక్ తెలిపారు.

SRI SAI VIGNAN BHARATI
JR. & DEGREE COLLEGE FOR WOMEN
Padmarao Nagar - Secunderabad. Ph:040-42621395/42620754
B.Com. (Regular- 12,500/- Computers/Applications -15,500/-
B.Sc. (M.S.Cs.) 15,500/-
ADMISSIONS ARE OPEN
Inter MPC, BiPC, MEC, CEC
The End of Education is Character - Baba

అతివేగం.. ప్రమాదకరం

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

టీటీఐ ఆధ్వర్యంలో అవగాహన

సిటీబ్యూరో, మే24(నమస్తే తెలంగాణ): అతివేగం అంతిమప్రయాణమవుతుందని వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. శనివారం బేగంపేట టీటీఐ ఆధ్వర్యంలో అమీర్‌పేటలోని క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ సిబ్బందికి రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏసీపీ శంకర్‌రాజు మాట్లాడుతూ ట్రిపుల్ రైడింగ్, ఓవర్‌స్పీడ్, సిగ్నల్ జంపింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ మొదలైన ట్రాఫిక్ ఉల్లంఘనలు చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రమాదాలతో వారి కుటుంబాలలో విషాదం నెలకొంటున్నదని, అటువంటి పరిస్థితి రానీయకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలన్నారు. టీటీఐ ఇన్‌స్పెక్టర్ నాగుల అశోక్ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని , రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. కార్యక్రమంలో జోనల్ రిస్క్ మేనేజర్ రవికుమార్, ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ రాంబాబు, సిబ్బంది అయాన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట టీటీఐ ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

టీజీబీఎస్ఎల్
జీఎం శ్రీనివాసరావుకు సన్మానం

సిటీబ్యూరో, మే 24 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్(టీజీబీసీఎల్) జనరల్ మేనేజర్ గుండమనేని శ్రీనివాసరావును హైదరాబాద్ మద్యం డిపో-2 మేనేజర్ వాణి విజయలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ వినోద్, స్టోర్స్ ఇన్‌చార్జి సమ్మయ్య శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. టీజీబీసీఎల్ జీఎంగా పనిచేసిన అబ్రహం ఇటీవల పదవీ విరమణ పొందడంతో కొత్త జీఎంగా శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హైదరాబాద్ డిపో-2 మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ తదితరులు జీఎంను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

సిటీబ్యూరో, మే 24 (నమస్తే తెలంగాణ): గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరిని ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 1.3కిలోల గంజాయి, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. ఒడిశా భువనేశ్వర్‌కు చెందిన బిస్వాజిత్ మాలిక్, మిన్ను మాలిక్ స్వస్థలం నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, నగరంలో అధిక ధరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు శనివారం శేరిలింగంపల్లి ప్రాంతంలో నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

నకిలీ పత్రాలు సృష్టించి భవన నిర్మాణం

సీజ్ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు

కొండాపూర్, మే 24 : నకిలీ పత్రాలు సృష్టించి నిర్మిస్తున్న ఆరంతస్తుల భవన నిర్మాణాన్ని శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేశారు. కొండాపూర్ డివిజన్ పరిధి రాజరాజేశ్వరి నగర్ కాలనీలోని 147 ప్లాట్ నంబర్లో ఉన్న 300 గజాల స్థలం నానిశెట్టి ప్రమీల పేరుతో ఉంది. ప్రమీల మరణించడంతో సదరు బిల్డర్ ప్రమీల సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ పత్రాలను తయారు చేశారు. సృష్టించిన పత్రాలతో గోల్కొండ రమేశ్ పేరిట జీహెచ్ ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగంలో స్టిల్ట్ ప్లస్ 3 భవన నిర్మాణ అనుమతులు తీసుకుని నిర్మాణాన్ని ప్రారంభించాడు. విషయం తెలుసుకున్న ప్రమీల కుటుంబ సభ్యులు కూకట్‌పల్లి కోర్టును ఆశ్రయించారు. పరిశీలించిన కోర్టు సదరు నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ సదరు బిల్డర్ నిర్మాణ పనులు కొనసాగిస్తుండడంతో మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 20న హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ అధికారులు, గచ్చిబౌలి పోలీసుల బందోబస్తు మధ్య శనివారం సదరు భవనాన్ని సీజ్ చేశారు. సీజ్ చేసిన వారిలో టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకట రమణ, టీపీఎస్ సంతోష్ కుమార్, గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ హబీబుల్లా ఖాన్, తదితరులు ఉన్నారు.

సీజ్ చేసిన భవనం

ఆర్డీవోల సంతకాలు ఫోర్జరీ

- అలాట్‌మెంట్ లెటర్లు ఇచ్చి లక్షల రూపాయలు వసూలు
- 'డబుల్' ఇండ్లు ఇప్పిస్తానని మోసం

బంజారాహిల్స్,మే 24: ఆర్డీవోల సంతకాలు ఫోర్జరీ చేసి అలాట్‌మెంట్ లెటర్లు తయారు చేశాడు. వాటిని చూపించి లక్షలాది రూపాయలు వసూలు చేశాడు. తక్కువ ధరకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు వచ్చాయన్న ఆనందంతో అక్కడకు వెళ్లి చూడగా బోగస్ అని తేలింది. బంజారాహిల్స్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్న ఘటన వివరాలు.. ఒడిశాకు చెందిన సంకర్షన్ దాస్త్ శ్రీకృష్ణానగర్‌లో నివాసం ఉంటూ ప్లంబర్‌గా పనిచేస్తుంటాడు. గతంలో బంజారాహిల్స్‌రోడ్ నెం 2లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్లంబింగ్ పనులు చేస్తున్నప్పుడు అక్కడ ఆఫీస్ బాయ్‌గా పనిచేస్తున్న చిత్తూరు జిల్లా జానాపల్లికి చెందిన నాగరాజు రెడ్డితో పరిచయం ఏర్పడింది. తనకు జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న వ్యక్తులతో పరిచయాలు ఉన్నాయని, గత ప్రభుత్వంలో నిర్మించిన కొన్ని డబుల్ బెడ్ రూమ్‌లను ఇప్పిస్తానని నమ్మబలికారు. దీనికోసం ప్రసాద్ ల్యాబ్స్‌లో రూ.2.50లక్షలు తీసుకున్న నాగరాజు రెడ్డి బోగస్ అలాట్‌మెంట్ లెటర్‌ను అందించారు. సంకర్షన్ దాస్‌తో పాటు మరికొంతమంది స్నేహితులు కలిసి మొత్తం రూ.17 లక్షలదాకా నాగరాజు రెడ్డికి అందజేశారు. వారందరికీ అలాట్‌మెంట్ లెటర్లు ఇవ్వగా వాటిని తీసుకుని డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లవద్దకు వెళ్లగా అవి బోగస్ అని తేలింది. రాజేంద్రనగర్, మల్కాజిగిరి ఆర్డీవో సంతకాలను ఫోర్జరీ చేసి బోగస్ లెటర్లు ఇచ్చినట్లు తేలింది. వాటిని తీసుకుని సంబంధిత ఆర్డీవోలను కలవగా తాము ఎలాంటి డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వలేదని స్పష్టం చేశారు. దీంతో తాము మోసపోయినట్లు గుర్తించిన బాధితులు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా నాగరాజు రెడ్డితో పాటు పలువురి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఏపీపీ, కానిస్టేబుల్‌కు జ్యుడీషియల్ కస్టడీ

- కేసును కొట్టేసేందుకు రూ.10 వేలు డిమాండ్
- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, మే 24 (నమస్తే తెలంగాణ) : లంచం డిమాండ్ చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఏపీపీ,కోర్టు కానిస్టేబుల్‌కు 14రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలిస్తూ ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న గోగులోత్ అశోక్ శివరామ్ నాయక్‌తోపాటు కానిస్టేబుల్ నిమ్మ సంజయ్‌ను శనివారం నాంపల్లిలోని ఏసీబీ కోర్టు ఎదుట హాజరుపర్చారు. వివరాల్లోకి వెళితే.. కామారెడ్డి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో ఏపీపీగా అశోక్ శివరామ్, కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ తరపున కోర్టు కానిస్టేబుల్‌గా సంజయ్ విధులు నిర్వర్తిస్తున్నారు. కాగా సీసీనెం.172 ఆఫ్ 2019 సెక్షన్ 420 కింద కామారెడ్డి టౌన్ పోలీసులు ఆందోళ్ల బంగారిపై కేసు నమోదు చేసి చార్జీషీట్‌ను కోర్టుకు సమర్పించారు. 2019నుంచి ఈ కేసు కోర్టులో పెండింగ్‌లో ఉన్నదని, సదరు కేసును త్వరితగతిన విచారణ పూర్తి చేసి కేసును కొట్టివేసేందుకు ఏపీపీ, కానిస్టేబుల్ రూ.15వేలు డిమాండ్ చేసి రూ.10వేలకు కుదించినట్టు తెలిపారు. మ్యాగ్‌మా ఇన్సూరెన్స్ కంపెనీలో ఏజెంట్‌గా పనిచేస్తున్న సమయంలో తనపై 2018లో ఫోర్జరీ చేసినట్టు సెక్షన్ 420 కింద కామారెడ్డి టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారని బంగారి ఫిర్యాదులో పేర్కొన్నాడు. మే 13న కామారెడ్డి కోర్టుకు హాజరయ్యేందుకు వెళ్లగాశిక్షపడకుండా ఉండాలంటే డబ్బులు ఇవ్వాలని ఏపీపీతో పాటు కోర్టు కానిస్టేబుల్ డిమాండ్ చేసినట్టు తెలిపాడు. 2019 నుంచి కేవలం ఒకే ఒక్క సాక్షిని మాత్రమే కోర్టు విచారించిందని, భారత్ గ్యాస్ కంపెనీలో కూలీ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నానని వారిని వేడుకున్నానని పేర్కొన్నాడు. తన అంత డబ్బులు ఇవ్వలేనని ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్టు బంగారి తెలిపాడు. నిజామాబాద్ ఏసీబీ డీఎస్పీ ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, నిజామాబాద్ రేంజ్ ఏసీబీ అధికారులు నిందితులిద్దరిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు.

విమానంలో ప్రయాణికుడికి అస్వస్థత

శంషాబాద్ రూరల్, మే 24: జైపూర్ నుంచి బెంగుళూరు వెళ్తున్న 2729 నంబర్‌గల ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానంలోని ఓ ప్రయాణికుడు అస్వస్థతకు గురి కావడంతో ఎయిర్ లైన్స్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఎయిర్‌లైన్స్ అధికారులు పైలట్‌కు సమాచారం ఇవ్వడంతో ఆయన శంషాబాద్ ఎయిర్‌పోర్టులో మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ల్యాండింగ్ చేసి ప్రయాణికుడిని అపోలో దవాఖానకు తరలించారు. విమానంలో ప్రయాణిస్తున్న సమయంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన ఎయిర్‌లైన్స్ అధికారులకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు.

వైద్యుల నిర్లక్ష్యంతో గర్భిణి మృతి

సింధూజ(ఫైల్)

మూసాపేట మే 24: వైద్యుల నిర్లక్ష్యంతో నిండు గర్భిణి మృతి చెందిన ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. డెలివరీ కోసం సుమిత్ర నగర్ లోని అంకుర్ హాస్పిటల్ కు తీసుకు వచ్చిన సింధూజ (32)ను ఆపరేషన్ థియేటర్ తీసుకెళ్లిన అరగంట లోనే హై బీపీ, హార్ట్ ఎటాక్ తో మృతి చెందిందని వైద్యులు తెలిపారని మృతురాలి భర్త తిరుపతి ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే సింధూజ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆస్పత్రి ఆవరణలో ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై అంకుర్ ఆస్పత్రి ప్రతినిధి శివ స్పందిస్తూ సింధూజ ఎమర్జెన్సీ కారణంగా శనివారం ఆస్పత్రిలో చేరిందని తెలిపారు. గర్భం దాల్చిన రోజు నుంచి ఏ రోజు అంకుర్ ఆస్పత్రికి చికిత్సకు రాలేదని వివరించారు. ఎమర్జెన్సీగా హై బీపీ తో వచ్చిన ఆమెను ఇంక్యూబేషన్ చేసే క్రమంలో హార్ట్ ఎటాక్ వచ్చి మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న కూకట్‌పల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులకు నచ్చచెప్పి అక్కడినుంచి పంపించారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ప్రేమించమని వేధించడంతో ..

మల్కాజిగిరి, మే 24: ప్రేమించమని వేధించడంతో యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ సునీల్ కథనం ప్రకారం.. ఐఎన్ నగర్ కు చెందిన సరోజ (19) ను కొంతకాలంగా ఓ యువకుడు ప్రేమించమని వేధిస్తున్నాడు. అతడి వేధింపులు భరించలేక శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. యువతి రాసిన సూసైడ్ నోట్ ను గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ మార్చురీకి తరలించారు.

బంగారు ఆభరణాలు, నగదు చోరీ

వెంగళరావునగర్, మే 24 : ఇంట్లోని బంగారు ఆభరణాలు, డబ్బు చోరీకి గురైన ఘటన మధురానగర్ లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మధురానగర్ లో నివాసం ఉండే శైలజ కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 20న విజయవాడ నుంచి మధురానగర్ లోని ఇంటికి వచ్చారు. ఇంటికి చేరుకుని పనుల్లో నిమగ్నమయ్యారు. అయితే ఇంట్లో దాచిన పర్సు కనిపించలేదు. పర్సులోని సుమారు రూ. 2 లక్షల 90 వేలు విలువ చేసే బంగారు ఆభరణాలు, ఆధార్ కార్డు ఉన్నాయని, ఇంట్లోని కిటికీ నుంచి ఎవరో చోరీ చేసి ఉంటారని అ సమయంలో ఇంట్లో తన భర్త, కుమారుడు, పని మనిషి మాత్రమే ఉన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జైలు అదాలత్‌లో 20 కేసులు పరిష్కారం

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, మే 24 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా ఆదేశాల మేరకు శనివారం చంచల్‌గూడ జైలులో జైలు అదాలత్ నిర్వహించినట్టు పర్యవేక్షణాధికారి నవాబ్ శివకుమార్‌గౌడ్ వెల్లడించారు. నాంపల్లి కోర్టులో పెండింగ్‌లో ఉన్న 20 కేసులను పరిష్కరించారని, నిందితులను జైలునుంచి విడుదల చేయనున్నట్టు తెలిపారు. నాంపల్లి కోర్టులకు చెందిన జడ్జిలు అజేశ్‌కుమార్ (సీఎంఎం కోర్టు) మూడు కేసులను, సర్ణలత (4వ ఏసీజెమ్ కోర్టు) ఏడు కేసులు, ప్రతాప్ (10వ ఏసీజెఎమ్ కోర్టు) పది కేసులను పరిష్కరించినట్టు తెలిపారు. తక్కువ శిక్షలున్న సెక్షన్లకింద ఎక్కువ కాలం జైలులో మగ్గుతున్న నేరస్తులకు జైలు అదాలత్ ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ నెల 31న మరో విడత జైలు అదాలత్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. జైలు అధికారులు గంగా కిషన్, మధు, వెంకట్, మోహన్, జగదీశ్, అశోక్ సహకరించారు.

రూమ్‌కు బాయ్ ఫ్రెండ్‌ను పిలిపించుకుంటే..

బంగారు నగలు, డబ్బులు మాయం

వెంగళరావునగర్, మే 24 : రూమ్ కు బాయ్ ఫ్రెండ్ ను పిలిపించుకుంటే బంగారం, డబ్బు మాయమైన ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎల్లారెడ్డిగూడలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. నల్గొండకు చెందిన మహిళ ఎల్లారెడ్డిగూడ లోని ఓ అద్దె గదిలో ఉంటూ బంజారాహిల్స్ లోని హోటల్ లో పని చేస్తుంది. తన హోటల్ లో పని చేసే సౌభాగ్య అనే యువతి కూడా ఆమెతో కలిసి గదిలో ఉంటుంది. రూమ్‌లో అల్మారాలు లేకపోవడంతో తన మంగళసూత్రం, చెవి కమ్మలు మొత్తం ఒక తులం బంగారం తన పర్సులో దాచుకుంది. ఈనెల 14న మహిళ హోటల్ కు వెళ్లగా.. సౌభాగ్య తన బాయ్ ఫ్రెండ్ ను గదికి పిలిపించుకుని రూమ్ లో గడిపింది. విధులు ముగించుకుని గదికి చేరుకున్న మహిళ తన పర్సును తెరిచి చూసుకొనగా బంగారు నగలతో పాటు రూ.900 కనిపించలేదు. సౌభాగ్యతో పాటు ఆమె బాయ్ ఫ్రెండ్ పై అనుమానం వ్యక్తం చేస్తూ శుక్రవారం రాత్రి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీ పోలీస్ అరెస్ట్, రిమాండ్

ముషీరాబాద్, మే 24: పోలీస్ అధికారి గా చలామణి అవుతూ ఉద్యోగాలు ఇప్పిస్తానని పలువురిని మోసం చేసిన వ్యక్తిని పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ ముషీరాబాద్ పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా మదిర సిరిపురానికి చెందిన కోనకంచి కిరణ్ కుమార్ నగరంలోని యూసుఫ్‌గూడ కృష్ణానగర్ లో నివాసముంటూ నకిలీ పోలీస్ ఆఫీసర్ అవతారమెత్తి మోసాలకు పాల్పడుతున్నాడు. పోలీస్ యూనిఫాంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా. పోలీసుగా మోటార్ సైకిల్ పై తిరుగుతూ హడావుడి సృష్టిస్తున్నాడు. పలువురు వద్ద నుంచి ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఐదుగురి దగ్గర రూ. 20 లక్షలు వసూలు చేశాడు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి అతడి వద్ద రూ.5 లక్షల నగదు, యూనిఫామ్, ఐడీ కార్డు, మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers House hold Shifting. Excellent, Prompt Service Local & Non-Local. Nacharam: 9866637474, KK Pally: 8179187570. NT-325331

BUSINESS OFFER

★Wanted Investor for Gents Hair Cutting Saloon Business at Hyderabad. Good Returns. Contact: 7075526841, 7075519740. NT-342951

★వాంటెడ్ డీలర్స్/డిస్ట్రిబ్యూటర్స్: సోలార్ ప్యానెల్స్ మరియు ఎలక్ట్రికల్ స్కూటీస్ మార్కెటింగ్ ఏజెంట్స్ రాష్ట్రవ్యాప్తంగా కావలెను. 8977703355. NT-350514

FINANCE

★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468. NT-350515-All

LOANS

★ఇంటిపై రుణాలు 80%, ప్లాట్ రుణాలు 60%, కమర్షియల్, ఇండస్ట్రీ రుణాలు. Best Bank and best Rates. No Advance. 9100168293. NT-342967

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325317

OLD AGE HOME

★వృద్ధులు, NRI's లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్నవారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ X రోడ్. మీస్స్ హోమ్స్, భో, వ. 7981467036, 9391039990, 6281125552. NT-336499

సంపూర్ణ వృద్ధుల ఆశ్రమం

★సంపూర్ణ వృద్ధుల ఆశ్రమం: వృద్ధులకు, మంచాన ఉన్నవారికి 24 గంటలు నర్సులు, ఆయాలతో హోం & హోంనర్సింగ్. Peerzadiguda, Uppal. శర్మ: 7901456214. NT-325272

INSURANCE

★స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747. NT-330862

PLOTS FOR SALE

PLOT FOR SALE

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీ నగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-336360

★రియల్ ఎస్టేట్ చరిత్రలో మొదటిసారి నెలకు 2% పేమెంట్ చెల్లించడం ద్వారా DTCP & RERA approved విల్లా ప్లాట్లను సొంతం చేసుకోండి... 6304274859. NT-325315

★Pay 50% Registration, EMI 2,500/- Monthly DTCP Layout Shadnagar 5,500/- per Sq.yd. Yadagirigutta, Shankarpally, Sangareddy, Choutuppal, Near Gajwel 4,000/- per Sq.yd. 8978181683. NT-330891

★3 వేల నుండి 16 వేల వరకు గజం, HMDA & RERA అప్రూవ్డ్ & GP Plots (LRS) కలవు. వరంగల్ హైవే, విజయవాడ సాగర్ హైవేలలో ఓపెన్ ప్లాట్లు 70% లోన్ & EMI తో కలవు. ఫోన్: 8109994456. NT-325330

Aurobindo Colony, Miyapur, 780 Sq.Yds., N/W 2 Sides 40' & 30' Feet Road. Corner Plot, Full LRS Paid, Borewell, Electricity, Compound Wall. 9866133363. NT-342953

HMDA PLOTS

★Foxconn Estates @ ఎలిమినేడు కొంగర కలాన్ దగ్గర Rs. 13,500/- Sq.Yd., ORR Exit No.10 బండరావిరాల, Rs. 22,000/- Sq.Yd., ఆ॥డె॥ స్పాట్ రిజి॥. ఫోన్: 8464919899. NT-343034

LAND FOR SALE

★LAND For SALE: Acres 8-00 Gts. Near Ramky & Signature Villas Near Tukkuguda. One Kilometre from Saraswathiguda & Facing to Saraswathiguda to Lemur Village Road. Land is Nearby proposed 300 Ft. wide Green Field Road to upcoming 4th City. Ph: 9618537642. NT-343062

★4.5, 3.5, 1 మరియు 0.5 ఎకరాల వ్యవసాయ భూమి (బోర్‌వెల్ కలదు) షాబాద్ (మం), రంగారెడ్డి (డిస్ట్రిక్ట్) నందు అమ్మకానికి కలదు (క్లియర్ టైటిల్). Ph: 9014202792. NT-342964

FLAT FOR SALE

★Jodimetal Narapally Ultra Affordable 2BHK Flat 846 Sft. for 28 Lakhs only. 2 Flats Left Ready to occupy, Including Amenities. Ph: 9381207529. NT-2155

★Masabtank Santhinagar, 3BHK, I Flr. E/F, 2230 & W/F 2350 Sft. 100% Vasthu, Sft. @ 8,500/-, Ready to Occupy: 9059415299, 7569211327. NT-325267

★Uppal Bus Depot, SV Rana Pratap Residency, East and West Facing 3BHK Flats for Sale. All Amenities and